
# వానరాత్రి!

## రఘువీర్




ఆత్రేయపురం జంక్షన్‌లో బస్సు ఆగింది. బయట ఒకటే వర్షం. తుమ్ముతూ, తూలుతూ బస్సులోంచి ఒక్క దూకు దూకి పక్కనున్న బడ్డీ టీ కొట్టులోకి దూరాను. పొగ వాసన కొడుతున్న టీని వెచ్చగా చప్పరిస్తూ సిగరెట్టు వెలిగించాను. బయట వర్షం జోరు మరీ పెరిగింది.

ఇప్పుడెలా? ఎక్కడ ఉండాలి ఈ వేళకి? మాజీ సర్పంచిగాడి ఇల్లు ఈ వర్షంలో ఎక్కడని వెతకడం? వాడింటికెళ్లి ఓసారి కనపడి రేపొచ్చి జాయినౌతున్నానని చెబుదామని వచ్చాను ఆ రోజు. ఆత్రేయపురం సింగిల్ టీచర్ స్కూలుకు నన్ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ ఊరు ఏమిటో, ఎలా ఉంటుందో ... అన్నీ సందేహాలే!

"ఆయ్‌... తమరెక్కడికి ఎళ్లాలండీ?" అడిగాడు టీబంకు ఓనరు.

నా పరిస్థితి అంతా చెప్పాను.

"ఆయ్‌.... ఎదవ్వర్సం ఎదవ్వర్సం .... ఓ తూరి ఇది తగ్గితే మా బుడ్డోడినిచ్చి సరపంచి పెదనాయుడి గారింటికి తోలించెద్దునండీ .... మరో టీ కొడతారా? "

నా వీద శ్రద్ధతో వాడి వ్యాపారాన్ని కలిపికొట్టాడు వాడు. "కానీవోయ్, ఇవ్వు!" అన్నాను. అలా టీ మీద టీ తాగుతూ ఆ గ్రామం వివరాలు, విశేషాలు మధ్యమధ్య టీ బంక్ ఓనరు తండ్రికొచ్చిన పక్షవాతం, దానికి ఎక్కడా దొరకని చికిత్స ఇలా ఏవేవో వింటూ గడపసాగాను.

సాయంత్రం ఆరుంపావు వేళకి కొద్దిగా తెరిపిచ్చింది వర్షం. టీ బంకు బుడ్డోడితో కలిసి సర్పంచ్ ఇల్లు చేరాను. సర్పంచి పెదనాయుడి ఇంట్లో లేడు. "పొద్దుటే ఇసాపట్నం యెళ్లారండీ!" అంది ఆయన భార్య. ఉసూరమనిపించింది ప్రాణం. వాళ్ల వీధి వాకిట్లో కాస్సేపటి నా పరిచయాలు అవీ ముగిసిన తర్వాత మళ్లీ ఫెళ్లున మొదలైంది వాన. దెబ్బకి వణుక్కుంటూ వాళ్ల వరండాలోకి పరుగెత్తాను.

తల తుడుచుకోడానికి తువ్వాలిచ్చింది నాయుడిగారి పెళ్లాం. వర్షం అంతకంతకూ పెద్దది కాసాగింది. భగవంతుడా! ఏమిటీ పరీక్ష? అనుకుంటూ విసుగ్గా వర్షాన్ని చూస్తున్నాను. "ఓ పని చెయ్యండి పంతులుగారూ! మా డాబామీద గదిలో ఈవాళ్టికి ఉండిపొండి. మరిక ఈ వర్షంలో ఎక్కడికెడతారు? రేపెటూ నాయుడు వచ్చేస్తాడు, మాట్లాడి పోదురుగాని!" అంది.

నాకూ నుంచోడానికి ఓపిక కూడా పోయింది. పాలేరు గొడుగు వేశాడు. కొద్దిగా తడుస్తూనే డాబా ఎక్కాను. గది తాళాలు తీశాడు. లోపలికెళ్లాను. "తవరు నిదానించండి. నైటుకి బోయినం అదీ సేయించి తెస్తాను!" అన్నాడు.

"నాకేం వద్దు గానీ, నువ్వెళ్లు!" అన్నాను.

బయట అదే వర్షం. ఆ గది పాతకాలం మొగలాయి స్టయిల్లో ఉంది. కిటికీ దగ్గర చేరి సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తూ ఉన్నాను.

రాత్రి 8 దాటింది. అప్పుడు మొదలైంది ఆకలి. ఏదో మొహమాటానికి అన్నాను గానీ, ఇప్పుడెలా? చివరి సిగరెట్టు వెలిగించి అలా అయోమయంగా వర్షాన్నే చూస్తూ ఉండగా, తలుపు చప్పుడైంది. హమ్మయ్య, మొత్తానికి వద్దన్నా తెచ్చినట్టున్నాడు భోజనం అనుకుని ఆనందంగా తీశాను తలుపు.


తలుపు తీసి దిమ్మెరబోయాను. ఎల్లో శారీ, ఎల్లో బ్లౌజ్‌తో తడిసి ముద్దవుతూ నన్ను లోపలికి తోసినంత పనిచేసి లోపలకొచ్చింది ఆమె. "ఎవరు మీరు?" అడిగాను. "నేను నాయుడిగారి

అమ్మాయిని. మా అమ్మ మొద్దు

నిద్దర్లో ఉంది. ఎంత కొట్టినా తలుపు తీయడంలేదు. పైన గది తాళం చెవి నా దగ్గరుంది కాబట్టి సరిపోయింది. అయినా, మీ రెవరు నా గదిలో ఉంటూ నన్ను అన్నీ అడుగుతున్నారు?" అంది.

అన్నీ చెప్పాను. లోపలకొచ్చి చకచకా డ్రెస్ ఛేంజ్‌లోకి దిగిపోయింది. ఒకటే గది నేను ఎక్కడకని వెళ్లను? కిటికీవైపు తల పెట్టుకుని నిల్చున్నాను. కాస్సేపటి తర్వాత నైట్ నైటీలోకి మారి చనువుగా నా భుజంమీద చెయ్యి వేసింది. వెనక్కి తిరిగాను ఆ చొరవకు. బయట వర్షం మరీ పెద్దదయింది.

"అబ్బా, ఆ కిటికీ వేసెయ్యకూడదూ, చలేస్తోంది!" అంది నా మీదనుంచి చెయ్యి తీయకుండా.




ఆ వాతావరణానికి ఆ ఏకాంతానికి ఆ 'కాంత' అందానికి నా లొలోపల వర్షం మొదలైంది.

సరాసరి పందిరిమంచం మీదకు నడిచాను. తనోపక్కా, నేనోపక్కా కూర్చున్నాం. తడితడిగా అందాలతో తడిసిన ఆమె శరీరం వెచ్చగా ఆరుతున్నట్లుంది. నైట్ నైటీలోని బ్లాక్ బ్రా ఇంకా తడిగానే ఒంటికి హత్తుకుని కనపడింది.

"ఏంటా చూపు?" అడిగింది.

"ఏం లేదు ... ఏం లేదు..."అంటూ తడబడ్డాను.

"ఏం కావాలన్నా అడిగి తీసుకోవచ్చు!" అంది కింది పెదాన్ని పంటితో నొక్కిపెట్టి.

ఏవనాలో తెలియక, ఏదో అనాలి కాబట్టి "మీరు భలే అందంగా ఉన్నారు!" అన్నాను కొద్ది మొహమాటంగా.

"ఏయే అందాలు చూశారు? ఎక్కడ నేనింకా అందంగా ఉన్నానో చెప్పండి!" అంది కొద్దిగా దగ్గరకు జరిగి.

"మీ పెదాలు షార్ప్‌గా భలేగా ఉన్నాయి!" అన్నాను.

మూతిని సున్నాలా చుట్టి ఇంకా దగ్గరకొచ్చింది. "ఇంకా ...?" రెచ్చగొట్టేలా అడిగింది.

"ఇంత చలిలో ఆ తడిసిన బ్రా ఎందుకు? పోన్లెండి, ఆ అందాలు ఇంకా బాగున్నాయి!" అన్నాను.

"తీసెయ్యవచ్చుగా!" హస్కీగా అంది నా గుండెలమీదకు వాలి.

బయట ఓ పెద్ద మెరుపు మెరిసింది. దానివెంటే చెవులు బద్దలయ్యేలా ఓ పిడుగు శబ్దం ... ఆ మాత్రం ఎఫెక్టు చాలు హత్తుకుపోవడానికి. అలాగే అమాంతం ఆమెను బిగిబిగిగా కౌగలించుకున్నాను.

"మాస్టారూ! నన్నేమైనా చేసెయ్యకూడదూ?" చెవిదగ్గర గొణిగింది.

"ఏం చెయ్యను?" నా చేతులు ఆమె నడుంమడతలోని సున్నితాలను తడుముతున్నాయి.

"ప్లీజ్...! ఏదో ఒకటి...!" ఇంకా హస్కీగా అంది.

మరో మెరుపు మెరిసింది. ఆ క్షణకాలపు వెలుగులో ఎర్రబారిన ఆమె ముఖంనిండా ఏదో దాహం కనిపించింది. వర్షం కురుస్తూనే ఉంది ఆ రాత్రి అంతా. మా ఇద్దరి మధ్యా కూడా ఒకటే వర్షం ... వెచ్చని కోర్కెలతో ఒకళ్లనొకళ్లు తడిపేసుకుంటూ .... అలసి అలసి అలాగే నిద్రలోకి వెళ్లిపోయాం ఇద్దరం.

***

తెల్లారి ముఖం చుర్రుమంది. కిటికీలోంచి కొడుతున్న ఎండకి. కంగారుగా లేచి చూశాను. ఆమె ముందే లేచి వెళ్లిపోయినట్టుంది. రాత్రి సన్నివేశాలు ఒక్కసారి గుర్తొచ్చాయి. మనసు పూలపడవలా ఊగిపోయింది. నాకన్నా అదృష్టవంతుడు ఎవరున్నాడు? అందుబాటులో అందాల విస్తరి. ఆకలేసినప్పుడల్లా "ఆరగింపే'! తల విదుల్చుకుని బద్దకం వదుల్చుకుని పెద్దగా ఆవలిస్తూ పైకి లేచాను. రాత్రి కురిసిన వర్షపు చారికలతో గ్రామం ఎర్రచీర కట్టుకున్న విప్లవకారిణిలా ఉంది. కిటికీ దగ్గరకెళ్లి చూశాను. దూరంగా గోదారి జలజలా పోతోంది... వరద తగిలినట్టుంది.

నెమ్మదిగా బట్టలేసుకుని కిందకొచ్చాను.

పెదనాయుడు సాదరంగా ఆహ్వానించాడు లోపలికి. వాళ్లావిడ కాఫీ ఇచ్చింది. కాఫీ చప్పరిస్తూ పెదనాయుడు ఇచ్చిన పెద్ద గోల్డ్‌ఫ్లాక్ సిగరెట్ కాలుస్తూ యాథాలాపంగా గోడకేసి చూశాను. నోట్లో సిగరెట్టు జారిపోయింది. చేతిలో కాఫీ గ్లాసు పడిపోయింది.

**ఆ గో...డ...మీ...ద...**

నిన్న రాత్రి ఎవరితో నిలువెల్లా తడిసి కురిసిపోయానో ఆమె!

లార్జ్ సైజ్ ఫొటో కొంకీలకు అటూ ఇటూ వేలాడుతున్న గంధపు దండ ...!

నోరు పెగల్చుకుని అడిగాను "ఆ...ఆ..... ఆ అమ్మాయి ఎవరు?" అని.

"మా పెద్దమ్మాయి పంతులుగారూ! ఎక్కడున్నా చూశారా? బహుశా మీ ఈడుదే కదా, ఏ కాలేజీలోనో చూసుంటారు. ఏడాది క్రితం మమ్మల్ని అన్యాయం చేసి వెళ్లిపోయింది బాబూ! ఎవడినో ప్రేమించానంది. వద్దని అన్నాం. అంతే! మేడమీద గదిలో ఉరేసుకుని ప్రాణం తీసుకుంది!"

"అంటే ... అంటే ..."

"అదే బాబూ, రాత్రి నువ్వు పడుకున్నావే అదే గది!" అంటూ సిగరెట్ నుసి రాల్చడానికి పెదనాయుడు పైకి లేచాడు.

వెన్నులోంచి ఒక్కసారిగా ఒణుకు వచ్చింది నాకు. ఏమీ కనబడటంలేదు, ఏదీ వినపడటంలేదు నేను పడుకున్నది దె .... య్యం.... తో అని తెలిసి.

**కానీ అసలు కథ సరిగ్గా ఇక్కడే ప్రారంభం అయింది.**

***

ముచ్చెమటలు పడుతుండగా నర్సాపురం బస్సు అందుకుని లోపలికి దూరాను. తలుచుకుంటే ఒళ్లు కంపరం ఎత్తిపోతోంది. ఓ మూల సీటు సంపాదించి కూర్చున్నాను.

బాడవలంక గ్రామంలో బస్సాగింది. ఎవరో ఇద్దరు మోతుబరులు బస్సెక్కి నా ముందు సీట్లో కూర్చున్నారు. నెమ్మదిగా వర్షం మళ్లీ మొదలైంది. ఆ కబుర్లు, ఈ కబుర్లు పూర్తయ్యాక ఒకడు అన్నాడు "అయితే ఒరే, ఈ పంతులూ ఈసారి పారిపోయినట్టేనా?"

"మరంతే కదా! వరండాలో దండేసిన ఫొటో పెట్టి, అది ఆడి కూతురనో అబద్దం ఆడి దేన్నో గదిలోకి పంపి, దాంతో ఆ వచ్చినోడు పడుకునేలా చేసి, ఆనక దెయ్యమని భయపెట్టి ..... మళ్లీ మళ్లీ ఆ ఊరుకేసి చూడనివ్వకుండా సెయ్యడం .... ఆర్నీయవ్వ బలే ప్లాను పెదనాయుడిది!" అని పకపకా నవ్వాడు.

అంతా వింటున్న నాకు ఒక్కసారి కళ్లు తిరిగాయి. ఆ గ్రామానికి ఏ టీచర్‌నీ రానివ్వకుండా చేసి, ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలలో కళ్లు

## దెయ్య కథలకు ఆహ్వానం!



అనూహ్యమైన ముగింపుతో, అనుక్షణం సస్పెన్స్‌తో
ఇప్పటివరకూ మిమ్మల్ని అలరించాయి ***థ్రిల్లింగ్ కథలు!***
అంత మించిన వేగంతో
ఒకింత భయంతో, ఊపిరి సలపని ఉత్కంఠలో
మిమ్మల్ని ఆనందింపజేయడానికి
'మిస్టిక్ కథలు' ప్రారంభిస్తున్నాం.

ఈ సంచికలో ***'వాన రాత్రి'*** కథ చదివారు కదా!
అదే స్థాయిలో మీరు చూసిన, విన్న దెయ్యాల కథలు,
వశీకరణ కథలు అవీ ఇవీ అనే కాదు
అవి ఏవైనా సరే! మీరూ రాయండి!
దెయ్యాలు, మంత్రాలు, వశీకరణాలు ఉన్నాయా, లేదా
అన్న లాజిక్ కాస్సేపు పక్కన పెడితే అసలా కథల్లోని
కాల్పనికత, థ్రిల్లింత, తుళ్లింత మరే సబ్జెక్ట్‌లో కానరాదు!
ఆసక్తికరమైన వినోదానికి పరాకాష్ఠ దెయ్యం కథలు.
లేటెందుకు? కలంలో సస్పెన్స్ నింపి
కదలండి ముందుకు!

*మీ కథలు చేరాల్సిన చిరునామా :*

'మిస్టిక్ కథలు',
ఎడిటర్,
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక,
దోమల్‌గూడ, హైదరాబాదు-29

# సాహిత్య కబుర్లు

## బిరుదుల 'భాగోతం'

చాలామందికి బిరుదులపై తెగవ్యామోహం వుంటుంది. సరే, వచ్చేవి కొన్ని, పుచ్చుకునేవి కొన్ని! బిరుదులకి 'కరువు' కూడా అవుతుంది. బిరుదులకి చాలా చరిత్ర ఉంది. సాహితీరంగంలోనే కాదు, రాజకీయ, సాంఘిక, సంగీత, చలనచిత్ర, వైద్య విద్యాది రంగాలలో కూడా బిరుదు ప్రదానం చేసేవారు. నన్నయకి 'ఆదికవి' అనే బిరుదు నన్నయ మరణించిన తరువాత వచ్చిందని చెబుతారు.

శాస్త్రాధ్యయనం చేసి, ఆ శాస్త్రాల్ని శిష్యులకి పాఠం చెప్పగలవారిని 'ఉపాధ్యాయ' బిరుదు లభించేది. అధ్యయన అధ్యాపనాలతో పాటు శాస్త్రగ్రంథనిర్మాణం కూడా చేయగలవాళ్లకి 'మహోపాధ్యాయ' బిరుదు లభించేది. వేదం వేంకటరాయశాస్త్రిగారు మహోపాధ్యాయులు. మహోపాధ్యాయులలో మిన్నయైన వారిని 'మహామహోపాధ్యాయ' అనేవారు. మల్లినాథసూరికి 'మహామహోపాధ్యాయ' బిరుదు వుంది. ఇతనికే 'పదవాక్యప్రమాణ పారావార పారీణ' అనే పెద్ద బిరుదు కూడా వుంది. శ్రీనాథుడు అనగానే 'కవిసార్వభౌముడు', శ్రీకృష్ణదేవరాయలకు 'సాహితీ సమరాంగణ సార్వభౌమ' అనే బిరుదు వుంది. రాయలవారికే 'మూరు రాయర గండ' అనే బిరుదు వుంది. అశ్వ, నర, గజ దళాలకి వీరుడు కనుక ఆ బిరుదు వచ్చిందట. తిరుపతి వెంకటకవులకు 'కింకవీంద్ర ఘటా పంచానన' అనే బిరుదు వుండేది. ' కింకవీంద్రులు' అనే ఏనుగుల సమూహానికి సింహం వంటివారు అని దాని అర్థం. తెలుగులో చాలా మంది కవులు కవికోకిలలే! మండపాక పార్వతీశ్వరశాస్త్రి గారు అలవోకగా ఆశుకవిత్వం చెప్పేవారట. అందుకే 'అనర్గళ కవన ధారాపారీణ' అనే బిరుదు వచ్చింది.

టంగుటూరి ప్రకాశం పంతులు గారు నటులు కూడా. ఆయనకి 'రంగ నక్షత్రం' అనే బిరుదు కూడా వుండేది. స్థానం నరసింహారావు గారికి 'నటశేఖర' అనే బిరుదు వుంది. ఆ తర్వాత ప్రతినటుడూ ప్రతి కవీ తన పేరు ముందు ఏదో ఒక బిరుదు తగిలించుకునేవారు. 'బాలకవి' అనేది పెద్దయ్యాక కూడా వినిపించేది. కొన్ని బిరుదులు 'అభినవ' తో మొదలవుతాయి. దండి రాసిన దశకుమారచరిత్రని తెలుగులోకి రాసినందుకు కేతనని 'అభినవ దండి' అనేవారు. తుమ్మలసీతారామమూర్తిగారు అభినవ తిక్కన. జాషువా అభినవ శ్రీనాథుడు.

పూర్వం ఈ బిరుదులకి కొంత ఔచిత్యం వుండేది. ఆధునిక కాలంలో బిరుదులు ఫ్యాషను అయ్యాయి. పోజు అయింది. అందుకని బిరుదుల వ్యామోహాన్ని హేళన చేస్తూ 'కవి గార్ధభ, కవిమూషిక, కవి భయంకర' అనే బిరుదులు పుట్టుకొచ్చాయి. ఆయా కవుల, రచయితల స్వభావాలను బట్టి కొంతమంది పెట్టుడు బిరుదులు తగిలిస్తుంటారు. (నిక్‌నేమ్‌లాగా) దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు కవిత్వంలో దిగులు, వేదన ఎక్కువ కాబట్టి ఆయనను 'శోకగంగాధర' అన్నారు. ముట్నూరి కృష్ణారావుగారికి 'మౌనముద్రాలంకార 'అనే బిరుదు వుంది. 'ధూర్తప్రలాపకాష్ఠజింహ్వా' , 'హాలాహల కల్లోల' ' పర్వదిన కవిశేఖర, కవితాశూన్య, 'పద్యకవితా దుశ్శాసన, గానమాత్ర కవీంద్ర, పీఠికా పురాధీశ, 'విమర్శక కలహభోజన' వంటి అభినవ బిరుదులు కూడా తయారవుతున్నాయి.

ద్వానాశాస్త్రి

దుకాణం నడపడం పెదనాయుడి హాబీ అని ఆ తర్వాత వాళ్ల మాటల్లోనే తెలిసింది. అంతా విన్న తర్వాత జరిగిన మోసానికి నా గుండె బద్దలైంది. కళ్లు గిర్రున తిరుగుతుండగా స్పృహ కోల్పోయాను.

***

నర్సాపురం రాకముందే బస్సు దిగిపోయాను. అంతర్వేది రోడ్డుకు ఇవతల మారుతీ కారుమీద విలాసంగా ఒంగి నుంచింది ఆ రాత్రి నాతో పడుకున్న దెయ్యంలాంటి మనిషి....! నెమ్మదిగా అటునైపు అడుగులేసుకుంటూ ఆమె ముందు నిలబడ్డాను.

ఆ క్షణాన అక్కడ నన్ను చూసి బిత్తరపోయింది ఆ దెయ్యం. విలాసంగా కారు బాయ్‌నెట్‌మీద వంగినదల్లా రివ్వున లేచి పొజిషన్‌కి వచ్చింది.

"హాయ్! ఎలా ఉన్నారు?" అడిగాను.

"బాగా.... బాగానే ఉన్నాను!" నీళ్లు నవుల్తూ చెప్పింది.

"మీతో చిన్న మాట, ఓసారి రండి!" అంటూ కాస్త రఫ్‌గానే భుజంమీద చెయ్యేశాను. కొద్దిగా అనీజీ ఫీలయినా వెంటనే సర్దుకుని కారు డోర్ తీసింది. లోపల కూర్చున్నాను. ఆమె డ్రైవ్ చేస్తోంది. నెమ్మదిగా భుజంమీంచి మెడ కిందకు చేతులు జార్చి

"భలే నాటకం ఆడావు. నిజంగా నువ్వు దెయ్యానివి అనుకుని తెగ భయపడిపోయి అప్‌సెట్ అయిపోయాను, తెల్సా?"

కారు సరుగుడు తోటల రోడ్డు మధ్యనుంచి బీచ్‌రోడ్డుకి టర్న్ అయింది. అలా కాసేపు పోనిచ్చిన తర్వాత చెప్పాను "కాసేపు ఆపకూడదూ, మళ్లీ దెయ్యం 'ఆట' ఆడుకుందాం!" అని.

నవ్వలేక నవ్వుతూ నా ఒళ్లో వాలింది. నెమ్మదిగా నోటితోనే ఆమె బ్లౌజ్ హుక్స్ పెకలించాను. మళ్లీ వర్షం మొదలైంది. కారుమబ్బులతో చీకట్లు కమ్ముకున్నాయి. కారులో మళ్లీ మళ్లీ ... మళ్లీ అలా ఆమెతో ఆడుతూనే గడిపేశాను.

"ఇంక నా వల్ల కాదు!" అంది విసుగును దాచుకుంటూ. "పోనీ, ఇక నీ వల్ల అయినప్పుడే వస్తాలే!" అంటూ కారు డోర్ తీశాను.

ఫెళ్లున వర్షం కొడుతున్నా చినుకు నా మీద పడటంలేదు. "బై!" అంటూ నడుస్తూ సముద్రం వైపు సాగిపోయాను.

కాస్త దూరం నడవగానే నా కాళ్లకేసి చూసిందో ఏమో, కెవ్వున అరిచింది. అంత వర్షంలోనూ ఆ కేక ప్రతిధ్వనించింది. సహజమే కదా! నా కాళ్లు వెనక్కి తిరిగి ఉన్నాయి. ఎందుకంటే నేను చచ్చి అప్పటికి 12 గంటలు అయింది. నాకు జరిగిన మోసాన్ని భరించలేక నన్ను మోసం చేసిన ఆడదాన్ని వదల్లేక నా ఆత్మ ఆ విధంగా ఆ దెయ్యంలాంటి మనిషితో ఆడుకుంది. (నేను 12 గంటల క్రితం తట్టుకోలేని బాధతో స్పృహ తప్పి బస్సులోనే చచ్చాను.)

ఇందులో ఆశ్చర్యం ఏముంది? తీరని కోరికలతో ఛస్తే మనిషి దెయ్యమే అయి పీడిస్తాడు నాలాగానే! ■